


తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice

సోమవారం, ఏప్రిల్ 21, 2025 సంపుటి-1 సంచిక-130 పేజీలు-10

The Largest Readers Local Digital Daily

## భూ భారతితో భూములకు భరోసా

### కలెక్టర్ రాహుల్ రాజ్

2లో



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టంతో భూములకు భరోసా లభిస్తుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రాలలో భూభారతి నూతన చట్టంపై రైతులకు ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులలో కలెక్టర్ పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు.




2లో

## అలంకారప్రాయంగా మొబైల్ టాయిలెట్ బస్సు!

మార్కెట్‌కు వచ్చే మహిళలకు తప్పని ఇబ్బందులు
నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు
జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరుతున్న రైతులు

**(సంగారెడ్డి - సిరిన్యూస్)**

సంగారెడ్డి పట్టణంలో వారానికి నాలుగు మార్కెట్లు జరుగుతాయి. సంగారెడ్డికి చుట్టుపక్కల ఉన్న రైతులు, గ్రామస్తులు అమ్ముకోవడానికి, కొనడానికి వస్తుంటారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కూరగాయలు అమ్ముడుపోయే వరకు ఉంటారు. ఈ నేపథ్యంలో మహిళలు ఆరుబయటకు వెళ్ళాలంటే తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్కెట్ ప్రాంతాల్లో ఎక్కడా కూడా మూత్రశాలలు లేవు. దీంతో మార్కెట్‌కు వచ్చే జనంతో పాటు, మహిళా రైతుల బాధలు వర్ణణాతీతంగా ఉంటున్నాయి. వీరి బాధలను గుర్తించి ప్రభుత్వం పట్టణ ప్రగతి బయో మొబైల్ టాయిలెట్ బస్సును ఏర్పాటు చేసింది. కానీ ఈ బస్సు కదలని శిలలా ఉంది. మార్కెట్ ప్రాంతాల్లో ఈ బస్సును అందుబాటులో ఉంచాలి. కానీ అధికారుల నిర్లక్ష్యం వల్ల మహిళలకు ఏమాత్రం ఉపయోగపడని విధంగా తయారైంది.



## నేషనల్ హైవే మరమ్మత్తుల బాధ్యత ఎవరిది?

3లో

గుమ్మడిదల, ఏప్రిల్ 20 సిరి న్యూస్

గుమ్మడిదల మున్సిపాలిటీపరిధిలో ఉన్న నేషనల్ హైవే రోడ్డుకు మధ్యలో ఏర్పాటు చేసిన డివైడర్ విరిగిపోతున్నా,మధ్యలో చెట్లు పెరుగుతున్న ఎవరుపట్టించుకుంటారనే ప్రశ్న ఉత్పన్న మవుతుంది. వాహనాలు తరచూ ప్రమాదాలు జరిగిన సందర్భాలలో డివైడర్ల మధ్య రోడ్డుకు ప్రక్కన ఉన్న ఇనుప చూవ్వలు విరిగిపోయిన సందర్భాలు ఉన్నాయి. తిరిగి వాటిని ఏర్పాటు చేసిన దాఖలాలు మాత్రం లేవు. దోమడుగు మూలమలుపు వద్ద చాలా రోజులుగా ఇనుప చూవ్వలు విరిగిపోయిన వాటిని పట్టించుకున్న వారే లేరు. ఈ విషయంలో నేషనల్ హైవే అథారిటీ పట్టించుకుంటుందా లేదా మున్సిపల్ శాఖ పట్టించుకుంటుందా అనే సందేహం ప్రయాణికులకు, గ్రామస్తులకు ఉత్పన్నమవుతుంది.

## హనుమంతుడి దయవల్ల బీఆర్ఎస్‌పార్టీకి జయమే కలుగుతుంది: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

3లో

